# ఓటరు నమోదుపై విస్తృతంగా అవగాహన కల్పించాలి



- ఓటింగ్ శాతం మరింత పెంచేందుకు కృషి చేయాలి
- అర్హత గల యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) : అర్హత గల ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో మరింత చైతన్యం తీసుకురావాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లతో కలిసి వివిధ శాఖల అధికారులతో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ ఓటింగ్ శాతం ఎక్కడ అయితే తక్కువగా ఉందో ఆయా ప్రాంతాలలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి ఓటు శాతం పెంచాలని, మిగతా 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం, ఏప్రిల్ 20, 2024 పేజీలు : 05



# దమ్ముంటే కాంగ్రెస్ ను టచ్ చేసి చూడండి

**చేనేతపై జీఎస్టీ విధిస్తే ఏం చేశావ్..**
**టెక్స్టైల్ పార్క్ వరంగల్ పోతుంటే ఆపలేని దద్దమ్మ**
**తల్లి మాటలే.. బండికి రాజకీయ సమాధి కాబోతుంది**
**రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

వేములవాడ, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి): దమ్ముంటే కాంగ్రెస్ సర్కార్ ను టచ్ చేసి చూడండి భస్మం అవుతారంటూ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలతో కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి పొన్నం హాజరై ప్రసంగించారు. సిరిసిల్లకి మొదటి సారి వచ్చినప్పుడు కాంగ్రెస్ సమావేశంలో నేను ఏదో తప్పు చేసినట్టు వీడియోలు పెట్టారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. నా కార్యకర్తలు నన్ను నేరుగా కలవవచ్చు అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు గడవకముందే ప్రభుత్వం కూలిపోతుందని పిల్లి శాపాలు పెట్టారని.. 4 నెలలు కూడా గడవకముందే ప్రభుత్వం ఉండదని శాపనార్థాలు పెడుతున్నారు అయన మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మేము పోటీ చేయమని వెళ్లిపోతున్నారని అయన ఆరోపించారు. పోన్ ట్యాపింగ్ మిగతా 2లో..



## ఎకరాకు రూ.14 వేల బోనస్ ఎందుకివ్వడం లేదు?

- తాలు, తరుగు, తేమతో పనిలేకుండా వడ్లు ఎందుకు కొనడం లేదు?
- ఎన్నికల తరువాత రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు?
- ప్రజాసమస్యలను దారి మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలాడుతున్నయ్
- ఇండియన్ పొలిటికల్ లీగ్ లో ఐపీఎల్ కప్ మోదీదే
- తెలంగాణలోనూ టీపీఎల్ కప్ బీజేపీదే
- కరీంనగర్ లో భారీ మెజారిటీతో గెలవబోతున్నా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలారా.. జెండా, అజెండాలను పక్కనపెట్టండి..
- దేశ రక్షణ కోసం పాటుపడుతున్న మోదీకి మద్దతివ్వండి..
- కోర్టులపై అభాండాలు వేయడం నీచం..
- పొన్నం వ్యాఖ్యలు ముమ్మాటికీ కోర్టు ధిక్కరణే..
- న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి..
- బాధ్యతాయుత పదవుల్లో ఉంటూ ఇష్టానుసారం మాట్లాడితే ఎలా?
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్..
- సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన హుస్నాబాద్ కు చెందిన పలువురు తాజీ మాజీ సర్పంచులు..
- కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్.

2లో..



# బండి సంజయ్ ని కరీంనగర్ నుండే ఓడించాలి

- పొన్నం ఎంపీగా ఉన్నప్పుడు చేసింది తప్ప బండి చేసిందేమి లేదు
- బండి సంజయ్ రాజన్న, కొండగట్టు అలయాలకు నిధులు తేలేదు
- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీ గెలిపించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్

కరీంనగర్, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి): నాలుగు మాసాల క్రితం ఉన్న ఉత్సాహం మరింత జోడించి మే 13న జరిగే ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో మరింత మెజారిటీ అందించాలని, నియతృత్వం పాలన సాగిస్తున్న బీజేపీనీ ఒడించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలో ఇండియా కూటమి నీ అధికారంలోకి తీసుకోచ్చేలా పని చేయాలని అన్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని, 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారని, దేశం కోసం ఇంత పాదయాత్ర ఎవరు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఉంటుందని మిగతా 2లో..

# 5.67 లక్షల నగదు పట్టివేత




వేములవాడ, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో ఐదు లక్షల 67 వేల రూపాయల నగదును ఎలక్షన్ ఫ్లయింగ్ స్కాడ్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. అధికారి వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తనిఖీలలో నంద్యాడపు నరసయ్య అనే వ్యక్తి వద్ద తనిఖీలు నిర్వహించగా, 5 లక్షల 67 వేల రూపాయలు పట్టుబడ్డాయని తెలిపారు. సదరు వ్యక్తి వద్ద సరైన ఆధారాలు లేనందున నగదు సీజ్ చేసినట్టు తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో నగదు తీసుకున్న తర్వాత సంబంధిత వ్యక్తికి ఎలక్షన్ ఫ్లయింగ్ స్కాడ్ అధికారులు పత్రాన్ని అందజేశారు. ఈ తనిఖీలలో జూనియర్ అసిస్టెంట్ బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, కానిస్టేబుల్ శ్రీనివాస్, వీడియో గ్రాఫర్ రాజయ్యలు ఉన్నారు.



## ఓటరు నమోదుపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

మొదటిపేజీ తరువాయి..
ఎక్కువగా పోలింగ్ శాతం ఉందో అక్కడ మెయింటైన్ చేయాలని అన్నారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచే దిశగా వివిధ శాఖల ద్వారా స్వీప్ కార్యక్రమాలను ఈ నెల 20 నుండి వచ్చే నెల 11 వరకు రోజువారీ కార్యక్రమాలను ప్రణాళికలతో నిర్వహించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవులు ఉన్నందున యువత తప్పలనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా కార్యక్రమాలను రూపొందించి విస్తృత పరచాలని అన్నారు. మే 13న జరిగే లోకసభ పోలింగ్ కేంద్రాలలో కనీస మాలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, దివాకర, ఆర్డీఓ పి.మధుసూదన్, స్వీప్ నోడల్ అధికారి మదన్ మోహన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు, స్వీప్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ని కరీంనగర్ నుండే ఓడించాలి

మొదటిపేజీ తరువాయి..
చేసిన భారత్ జోడో యాత్ర ప్రపంచాన్ని కదిలించిందన్నారు. రెండోసారి మణిపూర్ నుండి ముంబై వరకు యాత్ర చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం మంచి కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. కాంగ్రెస్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, మహిళలకు ఉచిత ప్రయాణం,500 కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. 10 లక్షల ఆరోగ్య శ్రీ అందిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు. నల్లధనం వెలిసితిసి ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేస్తామని, 15 పైసలు కూడా పడలేదన్నారు. శ్రీరామ నవమి కళ్యాణం లో మేమంతా పాల్గొన్నామని, శ్రీరాముడు అందరివాడని, తాతల కాలం నుండి పూజిస్తున్నామన్నారు. రాముడి మీద బీజేపీకి ఎంత హక్కు ఉందో కాంగ్రెస్ కి అంత హక్కు ఉందన్నారు. రాముడి అందరి వాడని, తల్లి గురించి మాట్లాడిన బండి సంజయ్ కి ఓటమి హుస్నాబాద్ నుండే మొదలవాలన్నారు. బండి సంజయ్ నీ కరీంనగర్ నుండే ఒదించాలని, అలాంటి వాడిని ఓడించడానికి కాంగ్రెస్ కార్యకర్తలంతా కదిలి రావాలన్నారు. పొన్నం ప్రభాకర్ ఎంపిగా ఉన్నప్పుడు చేసింది తప్ప బండి సంజయ్ చేశాడో చెప్పాలన్నారు. కాంగ్రెస్ కి భారీ మెజారిటీ ఇవ్వాలని, బండి సంజయ్ మాట్లాడితే మతం తప్ప నియోజకవర్గానికి ఏం తెచ్చాడని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం ద్వారా వేములవాడ రాజన్న ఆలయం కొండగట్టు కి నిధులు ఎందుకు తేలేదన్నారు. పొన్నం ప్రభాకర్ కి హుస్నాబాద్ నుండి ఎంత మెజారిటీ ఇచ్చారో అంతకు మించి మెజారిటీ పార్లమెంట్ ఎన్నికల్లో ఇవ్వాలన్నారు. పొన్నం ప్రభాకర్ చరిత్రాత్మక కుల గణన బిల్లు ప్రవేశపెట్టారని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కుల గణన అంశాన్ని చేర్చిందన్నారు. కుల గణన పూర్తయితే అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ సమిష్టి సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట

గంభీరావుపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సమిష్టి సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాఫ్స్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పాల్గొన్నారు. ప్రతిష్టాపన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం తరపున వారికి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశ్వబ్రాహ్మణ సమిష్టి సంఘం సభ్యులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే కాంగ్రెస్‌ను టచ్ చేసి చూడండి

మొదటిపేజీ తరువాయి..
పార్టీ ,లిక్కర్ పార్టీ ,స్కాం పార్టీ అని ఒక్కొక్కరుగా బయటకు వెళ్తున్నారు .మీ పార్టీ నుండి వెళ్తున్నారా..మా పార్టీ నుండి వెళ్తున్నారా..ఆలోచించుకోవాలంటూ అయన హితవు పలికారు. 282 పోలింగ్ బూత్ లు ఉన్న సిరిసిల్ల నియోజకవర్గంలో 100 బూత్ లలో కాంగ్రెస్ కు మెజారిటీ వచ్చింది అన్నారు. మీ మీ పోలింగ్ బూత్ లలో మెజారిటీ తెచ్చుకోవాలి.. సత్కరించుకుంటాం..వారికి అభివృద్ధికి ,వారి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటాం అన్నారు.

నాకు పార్లమెంట్ మెంబర్ గా మీరు అవకాశం ఇచ్చారు అని అయన గుర్తు చేసారు. నరేంద్ర మోడీ గుజరాత్ అయితే వారణాసి లో పోటీ చేసి గెలవలేదా అంటూ అయన ప్రశ్నించారు. నేను మొగోడిని కాబట్టే పక్క నియోజకవర్గం పోయి పోటీ చేసి గెలిచిన అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2004 – 14 వరకు ప్రతి హామీ అమలు చేశాం అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసి లో ఉచిత ప్రయాణం, రూ. 500 కి గ్యాస్ అందిస్తున్నాం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం అన్నారు. 10 లక్షల ఆరోగ్య శ్రీ ఇస్తున్నాం..నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నామని అయన తెలిపారు. వచ్చే వానాకాలం పంట లోపు వరికి 500 బోనస్ ఇస్తాం అన్నారు. ఎక్కడ కూడా అదనపు తూకం లేకుండా చర్యలు చేపట్టామని అయన స్పష్టం చేసారు. రైతులకు అవసరమైన ఆధునిక పనిముట్లు ఇవ్వడానికి చర్యలు చేపట్టామన్నారు. 60 ఏళ్లలో 60 కోట్లు అప్పు ఉంటే ఈ 10 ఏళ్లలో 7 లక్షల కోట్లు అప్పు చేశారు అన్నారు.

బిల్లులు చెల్లించాల్సినవి 40 వేల కోట్లు ఉన్నాయి..ఎన్నికల



తేదీ వస్తుంటే ఇష్టారీతిన ప్రొసిడింగ్స్ ఇచ్చారు..అవే లక్ష కోట్లు ఉన్నాయి..అన్నారు. తెలంగాణ కి సంబంధించి ఒక్క విభజన హామీ ఇయలేదు..విద్యా సంస్థలు లేవు..,వైద్య సంస్థలు లేవు..ఒక్క టెక్స్ టైల్ పార్కు వస్తె దానిని వరంగల్ కి తీసుకెళ్లారు .ఇప్పుడు నేతన్నల గురించి లేఖలు రాయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా తిరిగే స్వేచ్ఛా ఇస్తున్నాం..దేశంలో నియంతృత్వనికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని రాహుల్ గాంధీ
చెబుతున్నారు..అన్నారు. మరోసారి మోడీ అధికారంలోకి వస్తె ప్రజాస్వామ్యం ఉండదు.. విశ్వగురువు పెరుమీద రాజ్యాంగంపై ప్రణాలికలు రచిస్తున్నారు..20 రోజులు ఎన్నికలు ఉన్నాయి..పోలింగ్ బూత్ ల వారీగా అందరూ శ్రమించాలి..ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు లేకుండా యాడ్ సబ్సిడీ పై ఆలోచిస్తున్నం..ఆర్థికంగా ఎదగడానికి నూతన విధానం తీసుకోస్తున్నాం ..సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ కి మెజారిటీ ఇవ్వండి..తెలంగాణ ఉద్యమంలో మీ ఎంపిగా అలుపెరగని సాధన చేసిన మీ బిడ్డగా చెబుతున్న..
అన్నారు. 282 పోలింగ్ స్టేషన్ లలో మెజారిటీ ఇవ్వాలని అయన కోరారు. 7 నియోజకవర్గాల్లో ఉన్న నేతలంతా మా నియోజకవర్గాల్లో మెజారిటీ తెచ్చుకుంటమంటున్నారు..హుస్నాబాద్ లో భరా భర్ మీకన్నా మెజారిటీ తెచ్చుకుంటా..మీరు అనుకుంటే సాధ్యం కానిది ఏంలేదు..కాంగ్రెస్ ఎప్పుడు ఐపోయేది కాదు..కార్యకర్తలే బలం..వినోద్ కుమార్ ఎవరి తోనైన చేతులు కలిపిండా..ఎవరి ఇంటికైనా వచ్చాడా..బిడ్డ పుడితే నర్స్ కి చెప్పేవరకు తల్లికి తెలియదంటున్నాడు మూర్ఖుడు..తల్లి మాతృత్వం గురించి అవమానపరిచే విధంగా మన పార్లమెంట్ సభ్యుడు అంటున్నాడు..ఆనాడు కేసీఆర్ నేను ఇన్ని యాగాలు చేసిన ,ఇన్ని పూజలు చేసిన నాకన్నా హిందూ బొందిగల్లు అంటే దాని రాజకీయం చేసి గెలిచినవ్..ప్రసాద్ స్కీమ్ ద్వారా వేములవాడ , కొండగట్టు , ధర్మపురి ,కాళేశ్వరం కి నిధులు ఎన్ని తెచ్చినవ్..?ఒక్క విద్యా సంస్థ అయినా తెచ్చినవా..నేను ఓడిపోయినా..లీడర్ లాగా ఉన్న..నువ్వు ఓడిపోతే కుక్క కూడా దేకదు అని చెప్పిన .తల్లి మాటలే.. నీకు రాజకీయ సమాధి కాబోతుంది..అలాంటి వారికి ఓట్లు వేయొద్దు అంటూ హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కార్యకర్తలందరు కృషి చేయాలనీ అయన పిలుపునిచ్చారు. కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ,కరీంనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ,మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ , ఆరేపల్లె మోహన్ , జిల్లా కాంగ్రెస్ నేతలు, మండల అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు తదితరులున్నారు.

# ఎకరాకు రూ.14 వేల బోనస్ ఎందుకివ్వడం లేదు?

ప్రజా జ్యోతి కరీంనగర్ బ్యూరో: “అసెంబ్లీ ఎన్నికలకు ముందు క్వింటాలు వడ్లకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ లెక్కన ఒక్క ఎకరానికి సగటున 28 క్వింటాళ్ల వడ్లకు రూ.14 వేల చొప్పున బోనస్ ఇవ్వాలి. దీంతోపాటు తాలు, తరుగు, తేమతో పనిలేకుండా వడ్లు కొంటామని హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు వడ్లు కొనాలి. ఇవేవీ చేయకుండా ఎన్నికల తరువాత రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానంటే నమ్మేదెవరు?”అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కు చెందిన పలువురు తాజా మాజీ సర్పంచులతోపాటు ఆ పార్టీ నేతులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కు చెందిన తాజా మాజీ సర్పంచులు బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో సర్పంచుల పరిస్థితి దారుణంగా మారింది. చేసిన పనులకు బిల్లులు రాక, నిధులివ్వకపోవడంతో సర్పంచులు చాలా మంది ఆత్మహత్య చేసుకున్నారు. సర్పంచుల బాధలను ప్రపంచానికి తెలియజేసిన పార్టీ బీజేపీ. సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని నేను స్వయంగా గత సీఎంకు, ప్రస్తుత సీఎంకు లేఖలు రాసిన. సర్పంచుల సమస్యలపై పోరాటం చేసిన. గ్రామ పంచాయతీల అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ కు, కాంగ్రెస్ తేడా ఏమీ లేదు. నిధులివ్వడం లేదు. ఈరోజు పంచాయతీల్లో అంతో ఇంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే అది కేంద్రంవల్లే. మోదీ ప్రభుత్వం పంచాయతీలకు నిధులివ్వడంవల్లే పంచాయతీ సిబ్బందికి జీతాలివ్వగలుగుతున్నారు. అందుకే బీజేపీకి మద్దతిచ్చేందుకు తాజా మాజీ సర్పంచులు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది. ప్రపంచంలోనే అత్యున్నత ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు భారతదేశానికి అతిపెద్ద పండుగ పార్లమెంట్ ఎన్నికలే. ఈ పండుగలో భాగంగా ఈరోజు దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో 102 ఎంపీ స్థానాలకు తొలి విడత పోలింగ్ ముగిసింది. పోలింగ్ లో పాల్గొని ఓటేసిన వారందరికీ భారతీయ జనతా పార్టీ పక్షాన అభినందనలు.



తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్ సహా ఎన్నికలు జరిగిన పార్లమెంట్ స్థానాల్లో పోలింగ్ సరళితోపాటు మాకు వచ్చిన ఫీడ్ బ్యాక్ ప్రకారం… ఆయా రాష్ట్రాల్లో ఊహించిన దానికంటే బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలవబోతున్నట్లు తెలిసింది. దీనికి కారణం దేశమంతా నరేంద్రమోదీ గాలి వీస్తుండటమే కారణం. మోదీ లేని దేశాన్ని ఎవరూ ఊహించుకోలేకపోతున్నారు. దేశానికి రక్ష మోదీనే అని చిన్న పిల్లవాడి మొదలు ముసలి తాతల వరకు అందరూ ముక్తకంఠంతో నినదిస్తున్నారు.. బీజేపీకి 370 సీట్లకు పైగా రావడం ఖాయమైంది. ఎన్డీఏ కూటమికి 4 వందల కంటే ఎక్కువ స్థానాలు రావడం తథ్యం. ఈ విషయం తెలిసిన తరువాత కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నయ్. తెలంగాణలో ఆ పార్టీలకు చాలాచోట్ల డిపాజిట్లు గల్లంతు కాబోతున్నాయనే భయం పట్టుకుంది. అందుకే రెండు పార్టీలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ చర్చను పక్కదారి పట్టిస్తున్నయ్. కాంగ్రెస్ నుండి 20 మందికిపైగా ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు.. ఏడాదిలోపే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడిపోతుందని కేసీఆర్ అంటుంటే… బీఆర్ఎస్ నుండి 25 మందికిపైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నారు. బీఆర్ఎస్ దుకాణం మూతపడటం ఖాయమని సీఎం అంటున్నడు. వీళ్ల మాటలను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారనే సోయి కూడా లేకుండా మాట్లాడుతున్నరు. ఒకవైపు రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బంది పడుతున్నరు. తాలు, తరుగు, తేమతో పనిలేకుండా వడ్లను కొనాలని, కనీస మద్దతు ధరకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, 2 లక్షల రుణమాఫీ చేయాలని అడుగుతున్నరు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేయాలని కోరుతున్నరు… చాలాచోట్ల పంట నష్టపోయి అల్లాడుతున్న రైతులు నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్నరు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు క్వింటాలు వడ్లకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ లెక్కన ఒక్క ఎకరానికి సగటున 28 క్వింటాళ్ల వడ్లు వస్తాయి. ఈ లెక్కన ఎకరాకు రూ.14 వేల చొప్పున బోనస్ ఇవ్వాలి. దీంతోపాటు తాలు, తరుగు, తేమతో పని లేకుండా వడ్లు కొంటామని హామీ ఇచ్చారు.. మరి బోనస్ ఇవ్వకుండా, తాలు, తరుగుతో పనిలేకుండా వడ్లు కొనకుండా ఎన్నికల తరువాత రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానంటే నమ్మేదెవరు? కానీ కాంగ్రెస్ కు వీళ్ల గురించి పట్టించుకునే తీరిక లేదు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ కు ప్రజాసమస్యలపై నిలదీసే టైం కూడా లేకుండా పోవడం సిగ్గు చేటు… ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలందరికీ నేను అప్పీల్ చేసేదొక్కటే… మీ గురించి పట్టించుకునే తీరిక లేని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను మీరెందుకు పట్టించుకుంటారు? తగిన గుణపాఠం చెప్పాలని కోరుతున్నా మీకోసం నిరంతరం కొట్లాడిన పార్టీ బీజేపీ. లాఠీ దెబ్బలు తిన్నది బీజేపీ. కేసులు ఎదుర్కొన్నది బీజేపీ. జైలుకు పోయింది బీజేపీ… మీ కోసం నిరంతరం పోరాడే బీజేపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నా బీజేపీకి రూ.500 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఇస్తే లిక్కర్ స్కాం నిందితుడు శరత్ చంద్రారెడ్డి కి కోర్టు బెయిల్ ఇచ్చిందంటూ పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా… గౌరవ న్యాయ స్థానాలపై కూడా అభాండాలు మోపడం నీచం. అధికారంలో ఉంటూ ఏది పడితే అది మాట్లాడతానంటే ప్రజలు సహించరు. ఇది ముమ్మాటికీ కోర్టు ఉల్లంఘనే. కోర్టుకు అవినీతిని ఆపాదించడం క్షమించరాని నేరం. కోర్టులపై, చట్టాలపై వాళ్లకు గౌరవం లేదు.. ఎంతో మంది కాంగ్రెస నేతలు కూడా జైలుకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారు.. అంత మాత్రాన కోర్టుపై అవినీతి అభాండాలు వేస్తారా? దీనిపై పార్టీ నాయకత్వంతో చర్చించి న్యాయపరమైన పోరాటం చేస్తాం.



## నాగులమ్మ స్థిర ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన కవ్వంపల్లి

గన్నేరువరం ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) : మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో శుక్రవారం నాగులమ్మ స్థిరప్రతిష్టమహోత్సవానికి మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై అమ్మ వారినీ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ వార్డు సందర్శనలో మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి



మంథని,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) మంథని మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి పర్యటించారు. వార్డు సందర్శనలో భాగంగా స్థానికంగా ఉన్న ప్రజలతో కలియ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంథని మున్సిపాలిటీ లోని అన్ని వార్డులను శుభ్రపరచటం లో కీలకంగా పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు ఎక్కువ సంఖ్య లో ఉన్న అంబేద్కర్ నగర్లో పారిశుద్ధ్యం పట్ల గత పాలకులు నిర్లక్ష్యం గా వ్యవహరించటం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో డ్రైనేజీ లను శుభ్రం చేసి ప్రజలకు ఉన్న అసౌకర్యాలను తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగారపు కిష్టయ్య, బండారి ప్రసాద్, తదితరులతో పాటు వార్డు ప్రజలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**తహసిల్దార్ జహీద్ పాషా**



కాల్వశ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 19 ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ జహీద్ పాషా ప్రజలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతి పల్లి గ్రామంలో ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ గ్రామంలో గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఉదయశ్రీ జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ రెవెన్యూ సిబ్బంది రాజయ్య స్వామి రమేష్ మల్లేష్ వీఆర్ఏలు బి ఎల్ వోలు గ్రామ సెక్రెటరీ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ సీజ్



వేములవాడ, ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి): వేములవాడ మండ లం అనుపురం ముంపు గ్రామంలో శుక్రవారం ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న టీస్12 యుడి3062 నంబర్ గల టిప్పర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు రూరల్ తహశీసిల్దార్ సుజాత తెలిపారు. ఎవరైనా అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన అడ్లూరి లక్ష్మణ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి: నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా జీవన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణం లోని జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారని ఈ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందని ప్రజల వద్దకు ఓట్లు అడగడానికి వస్తున్నారని గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు నిలదీయాలని కోరారు. గత రెండు రోజుల క్రితం కోరుట్ల నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని వారి రాకతో పార్టీ మరింత బలపడిందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క నాయకుని కూడా పట్టించుకోని కేసీఆర్ రేవంత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి నాయకులను కార్యకర్తలను కలుస్తూ మాట్లాడుతున్నారన్నారనీ అన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకువచ్చారో చెప్పాలని కోరారు. ప్రజల యోగక్షేమాలు పట్టించుకోని నాయకులు ఇప్పుడు ఓట్లు అడగడానికి వస్తున్నారని వారిని ప్రశ్నించాలని కోరారు. జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈనెల 22న జరగబోయే జీవన్ రెడ్డి నామినేషన్ కు కోరుట్ల నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో కోరుట్ల నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరంచంద్, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, అల్లూరి మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూమారెడ్డి ఏంబేరి సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రిజ్వాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోగ్రాభి హమీద్ చిట్యాల లక్ష్మీనారాయణ, దివాకర్, మ్యాకల నర్సయ్య, కటుకం చంద్రశేఖర్, తునికి సాయి, వీరబత్తిని దశరథం, ఆఇండ్ల గణేష్, కర్ణకర్ సందీప్, రియాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయ వివరాలను పారదర్శకంగా నమోదు చేయండి

**ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే**

కరీంనగర్, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి): ఎన్నికల వ్యయ వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఎంసీఎంసీ కమిటీ సభ్యులకు కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే సూచించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లోని మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్ ను ఆయన పరిశీలించారు. మీడియా సెంటర్ పనితీరుతో పాటు పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రకటనలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా పెయిడ్ ఆర్టికల్లను పర్యవేక్షిస్తూ వ్యయ వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. సీ విజిల్ యాప్ ద్వారా వచ్చిన కేసులు ఎన్ని. వాటికి తీసుకున్న చర్యలు. 1950కి ఎన్ని కాల్స్ వచ్చాయి. ఎన్ని పరిష్కరించారు. సువిధ పర్మిషన్లకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. ఎన్ని అనుమతులు ఇచ్చారు. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వాటిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాల శాఖ





అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, ఏపీఆర్ఓ వీరాంజనేయులు, కంట్రోల్ రూమ్ నోడల్ ఆఫీసర్ ఎస్ నాగార్జున, పోలీస్ అధికారి శ్రీనివాస్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా**

కోనరావుపేట ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజశ్రీ గార్డెన్ లో శనివారం జరగబోయే పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు సమావేశాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇట్టి సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించే ఏ అభ్యర్థి నైనా, జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. జరిగిన శాసనసభ ఎన్నికల మాదిరిగానే కోనరావుపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికునిడిల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి కచ్చకాయల ఎల్లయ్య,బైరాగోని నందు గౌడ్,గొట్టే రుక్మిణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోర్ర రవీందర్, రాస రవీందర్ రెడ్డి, పెంతల శ్రీనివాస్,మల్యాల మనోజ్,దేవరకొండ చారి,వంగపల్లి శోభన్, మందాల లింబయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గూడు చెదిరింది గుండె పగిలింది

**దాతల సహాయం కోసం ఎదురుచూపు**
**ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకోలు**



కోనరావుపేట ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): నిత్యం రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి పిల్లలను పోషించుకునే ఆ నిరుపేద కుటుంబంపై ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఉన్న కాస్త గూడు చెదిరిపోయింది. దీనితో ఆ నిరుపేద కుటుంబం చేసేదేం లేక మౌనంగా రోదిస్తూ ఆపన్న హస్తం కోసం వేచి చూస్తుంది. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన గౌరు లక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కూలి నాలి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది, భర్త నర్సయ్య అప్పులను తీర్చే మార్గం లేక పొట్ట చేత పట్టుకుని ఉపాధి నిమిత్తం దుబాయ్ కి వలస వెళ్లాడు. అట్టి నిరుపేద కుటుంబం పై ప్రకృతి కన్నెర చేసింది. గురువారం రాత్రి విచినా భారీ ఈదురు గాలులతో వారి ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో వారు గూడు లేక నిరాశ్రయులయ్యారు. దీనితో చేసేదేమీ లేక మౌనంగా రోదిస్తూ, దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ రాంబాబు**

కథలాపూర్, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి): కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వెంటవెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని దులూరు, తకల్లపెల్లి, బొమ్మేన గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా రైతులు మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. డిటిసి ఎస్ శ్రీనివాస్, అజర్, ఏపీఎం నరహరి, సిసి విజయ నిర్మల, వివోఏలు స్వప్న, శ్రీకాంత్, స్వప్న, వనజ, రైతులు పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



హుజురాబాద్ / ప్రజాజ్యోతి : హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు, 24వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళలు, నాయకులు, టిపిసిసి ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గునిగంటి శ్రీనివాస్, ముక్క శ్రీనివాస్, సందమల్ల రాజమొగిళి జూపాక నర్సింగ్గం, ముక్క రమేష్, ముక్క రఘుపతి, ముక్క మధు, గునిగంటి అశోక్, పిట్టల రవి, పిట్టల సమ్మయ్య, సందమల్ల సంపత్, బంటు రాజమల్లు, ముక్క ఐలయ్య, కాతం లక్ష్మీ, సందమల్ల రాణి, బంటు సరోజన, ముక్క సబిత, సందమల్ల సుజాత, గునిగంటి లలితలతో పాటు అదిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, బత్తిని రవీందర్, కిరన్ రెడ్డి, సందమల్ల బాబు, దుబాసి బాబు, పాల్గొన్నారు

## రాజన్నను దర్శించుకున్న ఐఏఎస్ అశ్విని పాండే



వేములవాడ, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామిని శుక్రవారం కరీంనగర్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విని పాండే దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వచనం చేశారు. ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# పొన్నం దమ్ముంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ఎంపీగా పోటీ చేయ్

**ఎవరికి ప్రజాదరణ ఉందో తేల్చుకుందాం.**
**ఇకనైనా పిచ్చి వాగుడు మానుకో**
**నిన్ను చూసి నీ పార్టీ నాయకులు కూడా భయపడి దగ్గరకు రావడం లేదు**
**కాంగ్రెస్ నేతలారా పొన్నంను మంచి డాక్టర్ కు చూపిస్తే బెటర్**
**బండి సంజయ్ తరపున నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ నేతలు**



ప్రజా జ్యోతి కరీంనగర్ బ్యూరో: గత కొద్దిరోజులుగా బీజేపీపైన, బండి సంజయ్ పైన మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై బీజేపీ నాయకత్వం తీవ్రంగా స్పందించింది. ఇకనైనా పిచ్చి వాగుడు మానుకోవాలని హెచ్చరించింది. పొన్నం తీరును చూస్తే ఆయనకు మతి తప్పినట్లుందని, వెంటనే మంచి డాక్టర్ కు చూపించి ట్రీట్ మెంట్ ఇప్పించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించింది. పొన్నంకు దమ్ముంటే ఆయనే నేరుగా పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయాలని సవాల్ విసిరింది. ప్రజల్లో ఎవరికి ఎక్కువ ఆదరణ తేలిపోతుందని పేర్కొంది. ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి సంజయ్ కుమార్ తరపున పార్టీ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ మేయర్ డి.శంకర్, కార్పొరేటర్ రమణారెడ్డి తదితరులు కరీంనగర్ కల్టెకరేట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ మా పార్టీపైన, బండి సంజయ్ పైన అవాకులు చవాకులు పేలుతున్నడు. మైక్ దొరికింది కదా.. నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నడు.. మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాననే సోయి కూడా మర్చిపోయి బజారు మనిషిలా వాగుతున్నడు... చివరకు న్యాయ స్థానాలపైన కూడా ఆరోపణలు చేస్తున్నడు.. లిక్కర్ స్కాం నిందితుడు శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇయ్యగానే... కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చిందని అంటున్నడు... శరత్ చంద్రారెడ్డికి బెయిల్ ఇచ్చింది గౌరవ సుప్రీంకోర్టు... బెయిల్ కు, బాండ్స్ కు సంబంధమేంది? సుప్రీంకోర్టుపైనే అవినీతి ఆరోపణలు చేస్తున్నడంటే.. ఏమనాలి? వెంటనే గౌరవ సుప్రీం కోర్టు పొన్నం వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని నోటీసులు జారీ చేయాలని అభ్యర్థిస్తున్నాము పొన్నం ను చూస్తే జాలేస్తోంది. ఏ సర్వే చూసినా బండి సంజయ్ బంపర్ మెజారిటీతో గెలవబోతున్నడని తేలడంతో పొన్నంకు ఫ్రస్టేషన్ ఎక్కువైంది. అందుకే కరీంనగర్ నుండి అభ్యర్థి ఎవరో కూడా తేల్చలేకపోతున్నరు. ఘోరంగా కాంగ్రెస్ ఓడిపోతే మంత్రి పదవికే ఎసరొస్తుందనే భయం పట్టుకుంది. అందుకే పిచ్చి పట్టినట్లుగా సైకో లెక్క మాట్లాడుతున్నడు. కాంగ్రెస్ నేతలకు నా సూచన "ఆయనకు మంచి డాక్టర్ తో ట్రీట్ మెంట్ ఇప్పించండి. రాజకీయాల్లో ఉన్నప్పుడు ముఖ్యంగా మంత్రిగా ఉన్నప్పుడు చేసే వ్యాఖ్యలు ఆదర్శంగా, హుందాగా ఉంటే ప్రజలు హర్షిస్తారు.. కానీ పొన్నం శ్రుతి మించి మీడియాలో హైలైట్ అయ్యేందుకు అడ్డగోలుగా ఎదుటి వారిపై ఆరోపణలు చేస్తూ సభ్యసమాజం అసహ్యించుకునేలా వ్యవహరిస్తున్నారు.. పొన్నం ప్రభాకర్ వద్దకు వెళ్ళాలంటే ఆ పార్టీ నేతలే భయపడుతున్నారు... చివరకు మీడియా వాళ్ళను కూడా తిడుతున్నాడు పొన్నం ప్రభాకర్ ఇకనైనా బండి సంజయ్ పై అవాకులు చవాకులు మానుకోవాలి . ఆయనకు దమ్ముంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ఎంపీ గా పోటీ చేయాలి. అప్పుడు ప్రజలు ఎటువైపు వుంటారో, ఎవరికీ ప్రజాభిమానం వుందో తేలిపోతుంది..

# పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా

**ముఖ్య ప్రణాళిక అధికారి జి.రవిందర్**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –19: పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ తెలిపారు. శుక్రవారం డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఉప సంచాలకులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగాలను ధర్మారం మండలంలోని రాచపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 397 లోని పి.లక్ష్మయ్య పొలంలో నిర్వహించడం జరిగింది. పంట పొలంలో ఎంపిక చేసిన భూభాగంలో వరి పంటను 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగిందని, ఇందులో 24 కిలోల 250 గ్రాముల దిగుబడి వచ్చిందని అన్నారు. అనంతరం గ్రామంలో ఐకెపి సెంటర్ ను పరిశీలించి దిగుబడుల వివరాలు, తేమ శాతం, ధరల వివరాలు తెలుసుకొన్నారు . అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న ఆటోమేటిక్ వెథర్ స్టేషన్ ను పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఉపగణాంక అధికారులు, మండల ప్రణాళిక అధికారులతో సమావేశం నిర్వహించి అన్ని పంట కోత ప్రయోగాలు సూపర్విజన్ చేయాలని, ఇందులో వెరైటీలు, ధరలు అడిగి తెలుసుకోవాలని ఇట్టి ధాన్యము వినియోగం ఏ విధంగా జరిగిందో కూడా తెలుసుకోవాలని, యాన్యువల్ సర్వే ఆఫ్ ఇండియా ఇండస్ట్రీస్ కు సంబంధించిన సర్వే ప్రగతి నివేదికలు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపగణాంక అధికారులు శ్యాంసుందర్, నగేష్, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, గురువయ్య, షబానా,మండల ప్రణాళిక, స్టాటిస్టిక్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చుక్కేస్తే.. చిక్కినట్టే!

- **మందుబాబుల భరతం పట్టేందుకు చర్యలు**
- **తాగి బండి నడిపితే అంతే సంగతులు**
- **ప్రమాదాల కట్టడికి పోలీసులు**
- **జమ్మికుంట పట్టణ సిఐ రవి**





జమ్మికుంట, ఏప్రిల్19 (ప్రజా జ్యోతి): మందు తాగి డ్రైవింగ్ చేసినట్లయితే కేసులు తప్పవని జమ్మికుంట పట్టణ సిఐ రవి అన్నారు..జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కొత్తపల్లి చౌరస్తా వద్ద డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు శుక్రవారం రాత్రి జమ్మికుంట పట్టణ సిఐ రవి కేంద్ర మిలిటరీ బలగాలతో డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్, మైనర్ పిల్లల డ్రైవింగ్ పరిశీలించారు.... ఈ సందర్భంగా పట్టణ సీఐ రవి మాట్లాడుతూ తాగి వాహనాలు నడిపినట్లయితే మద్యం మత్తులో ఎంత స్పీడులో వెళ్తున్నామో గుర్తించకుండా వెళ్తూ ఎదుటిగా వచ్చేటువంటి వాహనదారులకు యాక్సిడెంట్ అయ్యే అవకాశాలు ఉంటాయని, ప్రయాణం చేసే సందర్భంలో ఎట్టి పరిస్థితులలో త్రాగి వాహనాలు నడపకూడదని, తమ కుటుంబాలను రోడ్డుపైన పడడంతో పాటు ఎదురుగా మంచిగా వచ్చే వాహనదారులు కూడా వారి కుటుంబాలను రోడ్డున పడుతాయని అన్నారు..డ్రంకన్ డ్రైవ్ తనిఖీలలో ఎవరైనా పట్టుబడుతే వారి పై తప్పకుండా కేసులు నమోదు అవుతాయని తెలిపారు.. ఎవరైనా మైనర్ లకు వాహనాలు ఇచ్చినట్లైతే వారిపైనా కూడా కేసులు నమోదు అవుతాయని అన్నారు..లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలు చేశారు.. ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఎవరైనా ప్రయాణ సమయంలో 49వేలకు మించి తమతో తీసుకెళ్లవద్దని సూచించారు.. అంతకుమించి నగదు కానీ బంగారం కానీ ఉన్నట్లయితే వాటికి తగిన ఆధారాలు చూపించాలని, లేనియెడల అట్టి మొత్తాన్ని సీజ్ చేసి ఎన్నికల అనంతరం అధికారులు ఇస్తారని తెలిపారు.

## ఎన్నికల సందేహాల నివృత్తికి, ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూం ఏర్పాటు

**సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –19: ఎన్నికల సందేహాల నివృత్తికి, ఫిర్యాదులు నమోదు చేయడానికి 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో 02–పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం లోని 025– పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో సందేహాల నివృత్తి కొరకు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు నమోదు చేయడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఇది ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతిరోజు 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని, ఎన్నికల నిర్వహణ పట్ల సందేహాలు, ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9398993638 నందు సంప్రదించాలని బి.గంగయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత

ఇల్లంతకుంట ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) మండలంలోని పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన పాడి రైతు గుడిసె ముత్తవ్వ – బాలమల్లు కూతురు వినీత ( అర్చన ) వివాహానికి కరీంనగర్ డైరీ తరపున రూట్ సూపర్వైజర్ వెంకట్రాంరెడ్డి పుస్తె మట్టెలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ డైరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో కళ్యాణమస్తు పథకంలో భాగంగా ఆడబిడ్డకు పుస్తె మట్టెలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు సింగిరెడ్డి రమ, మనోహర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్యయాదవ్,కార్యదర్శిమహేందర్తదితరులు పాల్గొన్నారు.

### తి ఓటరు తప్పనిసరిగా

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్**



గోదావరిఖని, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) రానున్న లోక్ సభ ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాల , ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ ప్రాంగణాల్లో వేర్వేరుగా స్వీప్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం , వర్గం, కులం, జాతి, భాష ప్రలోభాలకు, ఒత్తిడులకు లోను కాకుండా నిర్భితిగా, నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. ప్రతి ఎన్నికల్లో తాము నిర్భయంగా ఓటు వేయడంతో పాటు తమ తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు, బంధుమిత్రులను ఓటు హక్కు వినియోగించుకునేలా అభ్యర్థిస్తామని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఆర్ ఎఫ్ సి ఎల్ ఉద్యోగులు , కార్మికుల చే ప్రతిజ్ఞ చేయించారు.

## కేంద్ర పోలీసు బలగాల కవాతు



కథలాపూర్, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి): త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మండలం కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ సురేష్ బాబు, ఎస్సైలు నవీన్ కుమార్, కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

### జువ్వాడి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామ ముదిరాజ్ , మత్స్యకారుల సొసైటి సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా జువ్వాడి నరసింగరావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాయమైపోతున్న ఎర్రమట్టిగుట్టలు

**మారుమూల ఖమ్మం పల్లి కేంద్రంగా**
**చెలరేగిపోతున్న మట్టి మాఫియా**
**పట్టించుకోని అధికారులు**
**తరలిపోతున్న సహజ వనరులు**

మంథని,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ) పెద్దపెల్లి జిల్లా ముత్తారం (మంథని) మండలం మారుమూల ఖమ్మం పల్లి, సందరెల్లి గ్రామాలను ఆనుకుని ఉన్న ఎర్రమట్టి గుట్టలపై మట్టి మాఫియా కన్ను పడింది. నాణ్యత గల మేలురకం గ్రానైట్ కలగలిసిన ఎర్రమట్టి లభ్యం కావడంతో మట్టి మాఫియా విచ్చలవిడిగా తవ్వకాలు జరిపి వందలాది టిప్పర్లలో తరలించుకపోతోంది. ప్రభుత్వ ఫారెస్ట్ భూములు అనే తేడా లేకుండా ఇష్టారీతిన జెసిబి లతో తవ్వకాలు జరిపి ఎర్రమట్టి గుట్టలను మాయం చేస్తుంది. రెవెన్యూ మైనింగ్ శాఖల అనుమతులు విధిగా తీసుకొని క్యూబిక్ మీటర్ కు రూ. 42 చెల్లించవలసి ఉన్న నిబంధనలను బేఖాతరు చేసి మట్టి మాఫియా బరితెగించి తవ్వకాలు జరుపుతోంది. ప్రభుత్వ సెలవు దినాల్లో, రాత్రి వేళల్లో ఎర్ర మట్టి తవ్వకాలు, మొరం తవ్వకాలు జరిపి దూర ప్రాంతాలకు చేరవేస్తున్నారు. గత కొన్నాళ్లుగా బహిరంగ తవ్వకాలు జరుపుతున్న సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసే జరుగుతున్నదని, మామూళ్లకు అలవాటు పడ్డ అధికారులు అలసత్వం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక మట్టి లారీల ఓవర్ లోడ్ రాకపోకలతో ఖమ్మం పల్లి ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోయింది. ఖమ్మం పల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఎర్రమట్టి తవ్వకాల వల్ల పంచాయతీకి చెల్లించవలసి ఉన్న సీనారేజ్ డబ్బులు మట్టి మాఫియా చెల్లించకుండా బేఖాతరు చేస్తోంది. వారిని అడిగే వారు లేకపోవడంతో ఇ ఇష్టారీతిన మట్టిని తరలించి కోట్లాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కూడా మట్టి తవ్వకాలు విపరీతంగా జరిగాయి. ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం వచ్చినా మట్టి మాఫియా తీరులో ఎలాంటి మార్పు లేదు. దీంతో అధికార పార్టీ అండదండలతోనే మట్టి మాఫియా చెలరేగిపోతుందని సర్వత్రా చర్చ జరుగుతుంది. మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు సాహసించడం లేదంటే వారికి పై నుండి ఒత్తిళ్లు ఉన్నట్లు అవగతం అవుతోంది. ఇలా మంథని ప్రాంతం నుంచి అపారమైన సహజ వనరులు ఇసుక, మట్టి, ఎర్రమట్టి, బెండెడు బండ, కట్టుబండ పేరిట విభజించి మరి తరలించుకుపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.ఇవన్నీ మంథని మండలంలో చెక్ డ్యామ్ నిర్మాణం చేస్తున్న ఓ కాంట్రాక్టర్ దర్జాగా తరలించకపోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సదరు కాంట్రాక్టర్ ఎవరి అనుమతులు





తీసుకొని తరలించబోతున్నాడు అధికారులే సమాధానం చెప్పవలసి ఉన్నది. గతంలో రోడ్లు ధ్వంసమై గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు కలిగిన సందర్భంలో ధర్నాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మిన్నకుండిపోవడంలోని ఆంతర్యం ఏమిటో బోధపడడం లేదు. ఎర్రమట్టి తరలింపు ప్రక్రియ ఇలాగే కొనసాగితే పర్యావరణ సమతుల్యత దెబ్బతిని అనేక ఉపద్రవాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచ్చలవిడిగా సాగుతున్న ఎర్రమట్టి తవ్వకాల మట్టి మాఫియా పై శాఖ పరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

పెద్దపల్లి, ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ –19: మే 18 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు అనాథ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ, హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2024–2025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన (అనాథ) బాలికలు, తల్లి గానీ, తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాథ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో



ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, 3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఎంపికైన బాలికలకు ఉచిత విద్య, వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు ), మరణ దృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్, 2 పాస్పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత దృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణం నందు శ్రీనివాస థియెటర్ ఎదురుగా గల బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 18వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై కళ ప్రదర్శనలు

సిరిసిల్ల, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కు వినియోగంపై శుక్రవారం తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు. ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే



పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, జిల్లా సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంధించాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**
**సబ్ సెంటర్ల తనిఖీ**

గంభీరావుపేట, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంధించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్, ముచ్చర్లలోని ఆరోగ్య సబ్ సెంటర్లను కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా వైద్య కేంద్రాల్లో రోగులకు అందిస్తున్న సేవలు, ఓపీ రిజిస్టర్, మందుల నిల్వలు పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, టీకాల పంపిణీ, ఆయా సెంటర్ల పరిధిలో షుగర్, బీపీ,



ఎనీమియా, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, గర్భిణులకు పరీక్షలు, కాన్పుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ డీఎంహెచ్ఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు,



డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్ రావు, ఎంఎల్ హెచ్ పీలు శివాని, వనజ తదితరులు పాల్గొన్నారు.